


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఆంధ్రప్రదేశ్

RNI TELTEL/2021/81079
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 27, ఫిబ్రవరి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



## నారా లోకేష్‌ను కలిసిన హోంమంత్రి అనిత

అక్షర విజేత,వెలగపూడి

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను హోంమంత్రి వంగలపూడి అనిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత సొంత నియోజకవర్గమైన పాయకరావుపేటలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని లోకేష్ కు వినతిపత్రం అందజేశారు. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, బల్క్ డ్రగ్ పార్క్, నక్కపల్లి, పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని అక్కడ

-మిగతా2లో



## సినీ నటుడు పోసాని అరెస్ట్ !

అక్షర విజేత, హైదరాబాద్:

సినీ నటుడు పోసాని కృష్ణమురళిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. గచ్చిబౌలిలోని మైహోం భుజ అపార్ట్‌మెంట్స్ లో ఉంటున్న పోసానిని ఏపీ రాయచోటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోసానిని హైదరాబాద్ నుంచి

-మిగతా2లో

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- రెండు పట్టభద్రులు, ఒక టీచర్ స్థానానికి పోలింగ్
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 6,62,100 గ్రాడ్యుయేట్స్
- తమ ప్రతినిధిని ఎన్నుకోనున్న 22,493 మంది ఉపాధ్యాయులు
- పట్టభద్రుల బరిలో 64మంది, టీచర్స్ స్థానంలో 10మంది పోటీ
- మూడు స్థానాలకు మొత్తం 1116 పోలింగ్ కేంద్రాలు
- ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్
- మార్చి మూడో తేదిన ఓట్ల లెక్కింపు




అక్షర విజేత,వెలగపూడి

ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ స్థానాలకు రేపు ఎన్నికలు జరగనున్నాయి. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గంలో పది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 123 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరగనుంది. 22,493 మంది ఓటర్లు ఉన్నారు. 13,503 మంది పురుషులు, 8,985 మంది మహిళలు ఉన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పరిధిలో ఎన్నిక జరుగుతోంది. యుటీఎఫ్ నుంచి కోరెడ్ల విజయగౌరి, ఏపీటీఎఫ్ తరపున పాకలపాటి రఘువర్మ, పీఆర్‌టీయూ నుంచి గాదె శ్రీనివాసులనాయుడు పోటీ చేస్తున్నారు.

-మిగతా2లో

# శివ నామస్మరణతో మారుమ్రోగుతున్న ఆలయాలు

- పంచరామాలు కిటకిట
- శ్రీశైలంలో భక్తుల పోటు
- వైభవంగా మల్లన్న బ్రహ్మోత్సవాలు
- ఏపిలో మహా శివరాత్రి శోభ
- శోభయమానం కృష్ణా తీరం..
- పుణ్యస్నానాలతో పులకరించిన కృష్ణమ్మ..
- శివనామస్మరణతో మారు మ్రోగిన శైవక్షేత్రాలు
- భక్తిశ్రద్ధల మధ్య శివరాత్రి వేడుకలు..
- పితృదేవతలకు పిండ ప్రదానాలు
- శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు
- ఏపి వ్యాప్తంగా వెల్లువిరిసిన ఆధ్యాత్మిక శోభ





## తాళ్లపూడిలో విషాదం

### గోదావరిలో మునిగి అయిదుగురు విద్యార్థులు మృతి..

అక్షర విజేత,తాళ్లపూడి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులు నదీస్నానాలు చేస్తున్నారు. ఈ క్రమంలో తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలంలో నేటి ఉదయం విషాదం చోటుచేసుకుంది. తాడిపూడిలో గోదావరి స్నానానికి దిగిన ఐదుగురు యువకులు గల్లంతయ్యారు. వీరిలో ముగ్గురు మృతిచెందగా మరో ఇద్దరి ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 11మంది యువకులు గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో లోతుగా ఉన్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగిపోయారు.

-మిగతా2లో

## దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం



వివరాలు 4లో..



## తమిళనాడు రాజకీయాల్లో విజయ్‌ని గెలిపిస్తా

అక్షర విజేత, హైదరాబాద్:

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తమిళనాడు రాజకీయాల్లో ప్రవేశించిన సంగతి తెలిసిందే. తమిళగ వెట్రి కళగం (టీవీకే) పేరిట విజయ్ సొంత పార్టీని ప్రకటించాడు. లక్షలాది మంది హాజరైన ఓ భారీ బహిరంగ సభతో తన రాజకీయ ఆగమనాన్ని విజయ్ ఘనంగా చాటాడు. కాగా,వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు

-మిగతా2లో

## ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంను దర్శిం చినజిల్లా కలెక్టర్ నాగరాణి



వివరాలు 6లో..

# శివ నామస్మరణతో మారుమ్రోగుతున్న ఆలయాలు

**అక్షర విజేత, వెలగపూడి/ నంద్యాల/ ఎన్టీఆర్**



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఎపి లోని శివాలయాలలో భక్తులు పోటెత్తారు. ప్రసిద్ధ పంచారామాలలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే శ్రీశైలానికి భక్తులు .బుధవారం వేకువ జాము నుంచే శ్రీశైలంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉభయ దేవాలయాల్లో వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను భక్తులు దర్శించుకుంటున్నారు. పాతాళగంగలో భక్తులు పున్య స్నానాలు ఆచరించి.. క్యూ లైన్లలో నిలుచుని ఆది దంపతులను దర్శించుకుంటున్నారు. ఉభయ దేవాలయాల్లో వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను భక్తులు దర్శించుకుంటున్నారు. పాతాళగంగలో భక్తులు పున్య స్నానాలు ఆచరించి.. క్యూ లైన్లలో నిలుచుని ఆది దంపతులను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో భక్తుల రద్దీ నెలకొంది.ఆలయ అధికారులు శివ స్వాములకు ప్రత్యేక క్యూ లైన్‌లు ఏర్పాటు చేశారు. నల్లమల అడవుల్లో కాలినడకన వచ్చే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. ఈ ఏడాది ప్రభుత్వం మల్లన్న భక్తులకు లడ్డూ ప్రసాదం, మంచినీరు, చిన్న పిల్లలకు పాలు అల్పాహారం ఉచితంగా పంపిణీ చేస్తోంది. రాత్రి పది గంటలకు పాగాలంకరణ, అర్ధరాత్రి శ్రీ బ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల కల్యాణోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**శ్రీగిరికి తరలి వస్తున్న భక్తులు..**

మహాశివరాత్రి వేడుకలకు శైవ క్షేత్రాలన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. నల్లమల గిరులు శివనామ స్మరణతో దద్దరిల్లుతున్నాయి.. ఇక మహాశివరాత్రి సందర్భంగా లక్షల సంఖ్యలో భక్తులు శ్రీశైలం శ్రీగిరికి తరలి వస్తున్నారు. ఇక ఇక్కడ జరిగే వేడుకలకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. వివిధ రకాల పూలు, విద్యుద్దీపాల అలంకరణతో ప్రధాన ఆలయం దేదీప్యమానంగా వెలుగుతోంది.

**నేటి కార్యక్రమాలు**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయంత్రం 5:30 గంటలకు ప్రభోత్సవం, రాత్రి 7గంటలకు నందివాహన సేవ, రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్ధరాత్రి వేళ పాగాలంకరణ, స్వామిఅమ్మవార్లకు కల్యాణమహోత్సవం నిర్వహిస్తారు.

**ఎంతో ప్రత్యేకం.. పాగాలంకరణ**

మహాశివరాత్రి వేడుకల సందర్భంగా లింగోద్భవ కాలంలో జరిగే శ్రీశైలంలో పాగాలంకరణకు ఎంతో విశిష్టత ఉంది. ప్రకాశం జిల్లా హస్తినాపురానికి చెందిన పృథ్వీ వెంకటేశ్వర్లు కుటుంబం మూడు తరాలుగా మల్లన్నకు పాగాను అలంకరిస్తోంది. ఏడాది పాటు దీక్షలో ఉండి రోజుకు ఒక మూర చొప్పున 365 రోజులు పాగా వస్త్రాన్ని పృథ్వీ కుటుంబం నేస్తుంది. కల్యాణోత్సవానికి ముందు వరుడు మల్లన్నకు తలపాగా చుట్టే తీరు అద్భుతంగా ఉంటుంది. మహాశివరాత్రి రోజున చిమ్మ చీకట్లో స్వామివారి గర్భాలయ విమాన కలశాలు, నవ నందులను కలుపుతూ పాగాను అలంకరిస్తారు.

**శ్రీకాళహస్తిలో**

%తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో బుధవారం జరిగే మహాశివరాత్రి వేడుకలు ప్రారంభ మయ్యాయి .. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వైభవంగా జరుగుతున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డి కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తి చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తొలుత దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో బాపిరెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆనం స్థానిక శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి, రాష్ట్ర ప్రజల క్షేమాభివృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ, శ్రీకాళహస్తి ఆలయం దేశవ్యాప్తంగా శివ భక్తులకు ఆధ్యాత్మికంగా కీలక కేంద్రంగా వుందని, ప్రభుత్వం తరపున మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

మహా శివరాత్రి సందర్భంగా స్వామివారి దర్శనార్థం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. భక్తుల మనోభావాలను కాపాడటానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని మంత్రి పేర్కొన్నారు. క్తులకు తొలిసారిగా ఉచిత ప్రసాదాలు పంపిణీ చేయనున్నారు.

**కోటప్పకొండలో ప్రభల సంబరం**

మహాశివరాత్రి సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి తిరునాళ్ల బుధవారం కనులపండువగా జరుగుతోంది. దేశ నలుమూలల నుంచి పది లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తున్నారు. కోటప్పకొండపై కొలువై వున్న త్రికోటేశ్వర స్వామికి బుధవారం తెల్లవారుజామున 2 గంటలకు తొలిపూజ ప్రారంభమైంది. ఆలయ పూజారులు బిందెతీర్థంతో స్వామి వారికి అభిషేకం చేశారు. తొలిపూజకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఎమ్మెల్యే అరవిందబాబు, ఆలయ ఈవో చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి వేడుకల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఈవో తెలిపారు.మూడు వేల మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీసు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.తిరునాళ్లకు రాష్ట్ర పండుగ హోదా కల్పించిన నేపథ్యంలో ప్రభుత్వం తరపున స్వామికి దేవదాయ మంత్రి ఆనం పట్టువస్త్రాలను సమర్పించారు. ఇక నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నుంచి ఆర్టీసీ 550 ప్రత్యేక బస్సులను నడపుతోంది. బుధవారం తెల్లవారుజాము 2గంటలకు బిందె తీర్థంతో స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి దర్శనానికి భక్తులకు అనుమతిచ్చారు. 19 భారీ విద్యుత్ ప్రభలు తిరునాళ్లలో కాంతులీననున్నాయి. కోటప్పకొండ దిగువన, దేవస్థాన ప్రాంగణమంతా విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు.

**పంచరామాలలో భక్తుల కిటకిట ..**

ఇక పంచారామాలైన అమరావతి (అమరారామం), భీమవరం (భీమారామం), పాలకొల్లు (క్షీరారామం), ద్రాక్షారామం, సామర్లకోట (కుమారారామం) క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడతున్నాయి.

**కృష్ణానదీ తీరాన ప్రతిధ్వనించిన పంచాక్షరి మంత్రం**

ఎన్టీఆర్ జిల్లాలోని కృష్ణమ్మ నది చెంత పుణ్యస్నానాలు పితృదేవతలకు తర్పణం.. శంఖం పూరించే జంగమ దేవరల సందడి ముక్కంటి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు.. తెల్లవారుజాము నుండే ప్రత్యేక అభిషేకాలు, పూజలు%ో% మారు మోగిన శివనామస్మరణతో శైవ క్షేత్రాలన్నీ సరికొత్త ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. హర హర మహాదేవ.. శంభో శంకర.. పాహిమాం పాహిమాం అంటూ పంచాక్షరి మంత్రం జిల్లా వ్యాప్తంగా ప్రతిధ్వనించింది. పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన శివరాత్రి వేడుకలను భక్తులు పెద్ద ఎత్తున వైభవంగా నిర్వహించుకున్నారు. యావత్ భక్తకోటి మనసారా ఆరాధించే పరమ పవిత్రమైన పుణ్య దినం మైన బుధవారం శివరాత్రి రోజు తెల్లవారుజాము నుండే భక్తులు పుణ్యస్నానాల కోసం కృష్ణా నది పరివాహక ప్రాంతాలకు పెద్ద ఎత్తున చేరుకున్నారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలతో నగరంలోని ఘాట్లన్నీ కిటకిటలాడాయి. పుణ్యస్నానాల అనంతరం ఘట్ల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతాలలో పితృదేవతలకు పిండ ప్రధానం తర్పణాలను వదిలిన భక్తులు, నిరుపేదలకు దానధర్మాలను చేశారు. అలాగే పరమశివుని దర్శనం కోసం సమీప ప్రాంతాలలో ఉన్న శివాలయాలకు చేరుకున్న భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలను అభిషేకాలను అర్చనలను నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని శివాలయాల్లో బుధవారం వేకువ జాము నుండే మహా రుద్రాభిషేకాలు, కుంబాభిషేకాలతో పాటు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. శివాలయాల్లో పరమశివునికి ప్రత్యేక పూజాభిషేకాలు చేసేందుకు వచ్చిన భక్తుల రద్దీతో ఆలయాలన్నీ కిక్కిరిశాయి. భక్తుల రాకదృష్ట్యా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ఆయా ఆలయ కమిటీలు ఏర్పాటు చేశాయి. అలాగే స్నానగాట్ల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లను చేసింది.తున్నాయి.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

ఇక, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 34 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. టీడీపీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, పీడీఎఫ్ అభ్యర్థి డీవీ రాఘవులు మధ్యనే ప్రధానంగా పోటీ ఉంటుంది. మొత్తం 3,14,984 ఓట్లు ఉంటే.. 1,83, 347 మంది పురుషులు, 1,31,618 మంది మహిళలు ఉన్నారు. 19 మంది ట్రాన్స్ జండర్స్ కూడా ఉన్నారు. మొత్తం 456 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మరోవైపు.. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో 30 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు మధ్య ప్రధానంగా పోటీ ఉంటుంది. మొత్తం 3,46,529 ఓట్లు ఉన్నాయి. మొత్తం 416 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇక ఈ పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరగనుంది. ఈ ఓట్ల లెక్కింపు మార్చి మూడో తేదిన చేపడతారు..

# తాళ్లపూడిలో విషాదం

ఈ క్రమంలో ఒకరినొకరు రక్షించుకునే ప్రయత్నంలో ఆ ఐదుగురూ గల్లంతయ్యారు.ఆ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన వారిలో టి. పవన్ (17), పి. దుర్గాప్రసాద్ (19), పి. సాయి కృష్ణ (19) మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎ. పవన్ (19), జి.ఆకాశ్ (19) ఆచూకీ కోసం గాలిం కొనసాగుతోంది. వీరంతా కొవ్వూరు, తాళ్లపూడి, రాజమహేంద్రవరంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు. వారంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో విషాదఛాయలు అలముకున్నాయి. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన హెూంమంత్రి అనిత !

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.అదేవిధంగా ఎస్.రాయవరంలో బాలికల కోసం ప్రత్యేక జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. నియోజవర్గంలోని పేద బాలికల చదువుకు వ్యయ, ప్రయాసల ఆటంకం కలగకుండా.. ప్రత్యేక బాలికల కళాశాల ఏర్పాటు చేస్తే ఎంతోమంది అమ్మాయిలకు మేలు జరుగుతుందని మంత్రి వంగలపూడి అనిత నారాలోకేష్‌కు కళాశాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు.

# సినీ నటుడు పోసాని అరెస్ట్ !

అనంతపురం తరలించనున్నారు పోలీసులు.చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను అరెస్ట్ చేసినట్లు సమాచారం. క్రైమ్ నంబర్ 65/2025 అండర్ సెక్షన్ 196, 353(2),111 రెడ్ విత్ 3(5) బీఎన్ఎస్ యాక్ట్ 2033 నాన్ బెయిలబుల్ కింద నోటీసు జారీ చేసిన అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసులుతనను అరెస్ట్ చేయడానికి వచ్చిన పోలీసులతో పోసాని వాగ్వాదం చేశారు నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారంటూ ప్రశ్నించారు పోసాని . ఆరోగ్యం బాగోలేదని పోసాని చెప్పినా అరెస్ట్ చేస్తున్నామని తమకు సహకరించాలని పోలీసులు పేర్కొన్నారు. అనంతరం ఆయనను కారులో ఏపీకి తీసుకొని వెళ్లారు.

# తమిళనాడు రాజకీయాల్లో విజయ్ ని గెలిపిస్తా



జరగనుండగా, విజయ్ తన పార్టీకి ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సేవలు తీసుకుంటున్నాడని వార్తలు వచ్చాయి. ఇవాళ మహాబలిపురంలో టీవీకే పార్టీ మొదటి వార్షికోత్సవ సభ జరగ్గా ఈ సభకు ప్రశాంత్ కిశోర్ హాజరుకావడం ఆ వార్తలు నిజమేనని నిర్ధారణ అయింది. ఈ సభలో ఒకే వేదికపై విజయ్, ప్రశాంత్ కిశోర్ కనిపించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సభలో ప్రశాంత్ కిశోర్ కాకపుట్టించే వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ధోనీ గెలిపించినట్టుగా తమిళనాడు రాజకీయాల్లో విజయ్ ని గెలిపిస్తానని ప్రతిజ్ఞ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ పార్టీ టీవీకేని గెలిపించి ధోనీ కన్నా పాప్యులర్ అవుతానని వ్యాఖ్యానించారు.

# భైరవ స్వామివారికి భస్మాభిషేకం

**అక్షరవిజేత,భీమవరం :**



భీమవరం రెండో పట్టణంలోని స్వయంభూ శ్రీభైరవ స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా భస్మాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రభాకర్ శేషు శర్మ ఆధ్వర్యంలో సుంకర వారి కుటుంబ సభ్యులచే స్వామివారికీ ప్రత్యేక పూజలను నిర్వహించారు. వేద మంత్రాలతో పూజ చేసి సాంప్రదాయ బద్దంగా భస్మాభిషేకం నిర్వహించారు. శివుడిని భక్తితో కొలిస్తే కోరికలను నెరవేరుస్తారని, అయన అభిషేక ప్రియుడని అందుకే భక్తులు కచ్చితంగా శివుడిని అభిషేకాలు చేస్తారని సుంకర కుటుంబ సభ్యులు అన్నారు. అనంతరం అన్నపూర్ణ దేవి అమ్మవారికి పసుపు కుంకుమలతో కుంకుమార్చన, వివిధ రకాల పుష్పాలతో పూజలు చేసి అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సుంకర రవి, లక్ష్మి దంపతులు, సుంకర బాబురావు, సుంకర గణపతి, సుంకర కొండ, సుంకర కనక ప్రసాద్, సుంకర ముసలయ్య, సుంకర వెంకటేశ్వరరావు, సుంకర మాణిక్యాలరావు, సుంకర బోస్, సుంకర శ్రీనివాస్, సుంకర భగవాన్, సుంకర కేశవ దంపతులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యానికి ప్రకృతి వ్యవసాయమే ఉత్తమం



**అక్షర విజేత కుప్పం :**

చిత్తూరు జిల్లా కుప్పం పట్టణంలోని బిజెపి జిల్లా నాయకుడు డాక్టర్ తులసీనాథ్ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వ్యవసాయ పంట పొలాల్లో రసాయనం వాడుతున్నారని అందువలన ఆరోగ్య సమస్య దెబ్బతింటుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయటం వలన అందులో నుంచి వచ్చే పంటలు ఆరోగ్యకరమని అన్నారు. ప్రతి ఒక్క రైతు రసాయనం లేని పంటను, ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ఆరోగ్యవంతమైన జీవనం గడపటానికి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

# వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణం

**అక్షర విజేత, దేవరపల్లి**



దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మల కళ్యాణం ఆలయ ధర్మకర్త బళ్ళ వీరభద్రరావు పద్మ దంపతులు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ పూజారి అబ్బులాచారి శ్రీ కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# ఏవి నగరం గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం

**అక్షర విజేత కోటనందూరు.**



కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం ఆద్యాత్మిక నగరం ఏవీ నగరం శివనామస్మరణతో మారుమోగుతున్నది.ఇక్కడ కొలువు తీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు సతీమణి విజయలక్ష్మి పర్యవేక్షణలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.శ్రావణ నక్షిత్రం సందర్భకళ్యాణ వెఃకటేశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణం నేత్ర పర్వం గా జరిగింది.మహాశివరాత్రి సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ శివపార్వతుల కళ్యాణం శోభాయమానం చేసింది.

# భక్తులకు సేవ చేయడం అంటే త్రికోటేశ్వరస్వామివారికి సేవ చేయడమే



**భక్తి మార్గంలో నడుస్తూ సేవా తత్పరతను చాటు కుంటున్న చరణ్‌తేజ**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**
**జనసేన ఆధ్వర్యంలో అల్పాహార కేంద్రం ప్రారంభం**

అక్షర విజేత చిలకలూరిపేట

భక్తులకు సేవ చేయడం అంటే త్రికోటేశ్వరస్వామికి సేవ చేయడమేనని జనసేన యువనాయకులు మండలనేని చరణ్‌తేజ చెప్పారు. కోటప్పకొండకు వెళ్లే భక్తులకు కొత్త బైపాస్ రోడ్డు వద్ద జనసేన పార్టీ చిలకలూరిపేట ఇన్‌చార్జి తోట రాజారమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు అల్పాహార కేంద్రాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలసి చరణ్‌తేజ బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అల్పాహార కేంద్రాన్ని ప్రారంభించాల్సి ఉండగా, అక్కడే ఉన్న చరణ్‌తేజా చేత ప్రారంభింప చేశారు. శాలువతో సత్కరించి చరణ్‌తేజ చిన్న వయసులోనే భక్తి మార్గంలో నడుస్తూ సేవా తత్పరతను చాటు కోవడం అభినందనీయమి కొనియాడారు. సమాజంలో ప్రతీ ఒక్కరు సేవ భావంతో మెలగాలని సూచించారు. భక్తి భావంలో మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. అన్నిదానాల కన్న అన్నదానం ఎంతో గొప్పదని, పేదల ఆకలిని తీర్చేందుకు అందరు తమవంతు తోడ్పాటు అందించాలన్నారు. సేవా భావం పెంపొందేలా చేస్తున్న సేవా కార్యక్రమాలను యువతకు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జనసేన యువనాయకులు మండలనేని చరణ్‌తేజ మాట్లాడుతూ సామాజిక స్పృహతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జనసేన పార్టీ ప్రజల హృదయాల్లో చెరగని స్థానం ఏర్పాటు చేసుకొందని వెల్లడించారు. అల్పాహార కేంద్రాన్ని ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ఇన్‌చార్జి తోట రాజారమేష్‌ను అభినందించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో జనసైనికులు చురుకైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో,చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రచార అధ్యక్షులు షికా బాలు, ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ సుభాని, పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హసన్, రూరల్ మండల అధ్యక్షుడు పఠాన్ ఖాదర్ బాషా, నాదెండ్ల మండల అధ్యక్షులు దడదాసుల శరత్, నియోజవర్గ ఎమ్మెల్సీ పరిశీలకులు పోలిరెడ్డి దినేష్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరీముల్లా, కందుల రమణ, గంగా శీను, పట్టణ టిడిపి నాయకులు తదితరులు మరియు జనసేన వీర మహిళలు, స్వామి జాగ్గ రోతి, అక్కి శెట్టి మురళి, గుంజి వీరాంజి, మరియు చరణ్ టీం తదితరులు పాల్గొన్నారు.

## పలివెల ఉమా కొప్పులింగేశ్వరరావు స్వామివారి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు



అక్షర విజేత కొత్తపేట

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
కొత్తపేట మండలం పలివెల గ్రామంలో వేంచేసి ఉన్న ఉమా కొప్పులింగేశ్వర స్వామివారి రథోత్సవంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రథం ఊరేగింపును ప్రారంభించారు.ముందుగా స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బండారు సంజీవ్ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## అన్నసమారాధన డొక్కా సీతమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో.



అక్షర విజేత ఆలమూరు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ గోదావరి నదీ తీరం లో ఉన్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద బుధవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. రావులపాలెం కు చెందిన డొక్కా సీతమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ అన్న సమారాధనకు వేలాదిమంది భక్తులు తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. మూడేళ్ల క్రితం రావులపాలెంలో మిత్రులంతా కలిసి ఏర్పాటుచేసిన డొక్కా సీతమ్మ సేవాసమితి వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరిస్తున్న విరాళాలతో అనేకమందికి ఆర్థిక సాయం తో పాటు అన్న సుమారాధనలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సేవా సమితి సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ సేవా సమితి గ్రూప్ ఫౌండరీ పిల్లా శ్రీదేవి, సంస్థ నిర్వాహకులు వల్లెం రాజేష్, సంస్థ సభ్యులు తో గరు ఉదయ్, కోరే తేజ సాయి, కానుబోను తేజమనికంట, పడాల పద్మ, పిల్లా శేషా రత్నం, చిలువూరి లక్ష్మి, గారు బృందావ నం లక్ష్మి, వల్లెం రజిని తదితరులు పాల్గొన్నారు.



# మహాదేవుని దీవెనలతో అందరి జీవితాలు సుభిక్షంగా వర్ధిల్లాలి

**బొప్పూడి ప్రభను ప్రారంభించిన బాలాజీ**
**ప్రజలకు, జనసైనికులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు**
**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

అక్షర విజేత బొప్పూడి

శివరాత్రి రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతీ ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభ కోటప్పకొండ తరలి వెళ్ళటానికి బాలాజీ కొబ్బరికాయ కొట్టి లాంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా బాలాజి ప్రజలకు, జనసైనికులకు, వారి కుటుంబ సభ్యులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కోరారు. మహాశివుని కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. లయకారునిగా, అర్ధనారీశ్వరునిగా హిందువులు కొలిచే ఆ మహాదేవుని దీవెనలతో అందరి జీవితాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

**ప్రత్యేకత చాటే చిలకలూరిపేట ప్రభలు**

కోటప్పకొండ ఉత్సవాల్లో విద్యుత్ ప్రభలు ప్రత్యేకతను చాటుతాయని చిలకలూరిపేట నియోజకవర్గం ఆది నుంచి ప్రభలకు పెట్టింది పేరని బాలాజి వెల్లడించారు. ఆధ్మాత్మిక శోభను ఉట్టి పడేలా రాష్ట్రంలో మరెక్కడా కన్పించని విధంగా 80 నుంచి 100 అడుగుల ఎత్తున చిలకలూరిపేటలో నుంచి బయలు దేరి, త్రికోటేశ్వరస్వామి సన్నిదిలో కొలువుదీరే భారీ విద్యుత్ ప్రభలు శివరాత్రి వేళ భక్తులకు కనువిందు చేస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం ఆ దేవదేవుని దర్శనం అందేలా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారని, భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించిందని వెల్లడించారు. మనసారా కోరుకుని స్వామి దర్శనం సౌకర్యంగా జరిగి సుఖంగా తిరుగుముఖం పట్టాలంటే అధికారులు, పోలీసుల సూచనలు పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆధ్మాత్మిక చింతనతో, భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా మహాశివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవాలని కోరారు.



# అభివృద్ధి బాటలో కోటనందూరు




అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలంలో ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి ప్రజా అభివృద్ధి ధ్యేయంగా నిరంతరము ప్రజల కోసం శ్రమించే ఎమ్మెల్యేగా యనమల దివ్య తుని నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు అందుకుంటూ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో మారుమూల గ్రామాలను కూడా ఎక్కడ నీరు నిలవకుండా ఉండే విధంగా ప్రజల శ్రేయస్సు కోరి మురికి నీరు పోయే మార్గాలను, సిమెంట్ రోడ్ల నిర్మాణాలను ఆయా శాఖల నిధుల ద్వారా గ్రామాల అభివృద్ధి తన ధ్యేయంగా కోటనందూరు మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మూడు కోట్ల నలభై లక్షల రూపాయలతో పనులు చేపట్టి ఇరు పార్టీల ప్రజల మనసును ఆకట్టుకున్న ఎమ్మెల్యేగా నిలచారు. కోటనందూరు మండలంలో మండల పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు చొరవ తో మండలానికి మూడు కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు చేయించి ఆయా సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పర్యవేక్షణలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలను ఎటువంటి లాభాపేక్ష లేకుండా కార్యకర్తలు దగ్గరుండి చేసే ఈ పనులు చూసి ఇరు పార్టీల వారు ఆకర్షితులవుతున్నారు. కోటనందూరు గ్రామానికి 35 లక్షల వ్యయం తో దంతులూరి చిరంజీవి రాజు, వెలగా వెంకట కృష్ణారావు, పర్యవేక్షణలో 10 లక్షల వ్యయంతో కోటనందూరు లో గల సిమెంట్ రోడ్లు నిర్మాణము చేపట్టి ఎటువంటి లాభాపేక్ష లేకుండా, నాణ్యతగా, పటిష్టంగా ఉండే విధంగా రాజీ పడకుండా శాశ్వతంగా ఉండే విధంగా సిమెంట్ రోడ్ల నిర్మాణం దగ్గరుండి జరుపుతున్నారు.



## ఊబలంక ఉమా మహేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యానందరావు



అక్షర విజేత రావులపాలెం

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం
రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా మహేశ్వర స్వామి వారిని మహా శివరాత్రి సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,బండారు సంజీవ్ లు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమిప్రభుత్వం 15ఏళ్లు అధికారంలో ఉంటుందన్న పవన్ వ్యాఖ్యలు అక్షరసత్యం

- మాజీమంత్రి ప్రత్తిపాటి.
- కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు ప్రత్తిపాటి పుల్లారావు.
- రైతుల సంతోషం, వ్యవసాయం పురోగతి గురించి చంద్రబాబు ఆలోచించినంతగా మరెవరూ ఆలోచించరు : పుల్లారావు





అక్షర విజేత చిలకలూరిపేట, కోటప్పకొండ

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రజల మనసులో మాటే చెప్పారని, కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నది ఆయన కోరిక మాత్రమే కాదని, రాష్ట్రప్రజల అభీష్టం కూడా అదేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లు పరిశీలించి, అన్నదాన శిబిరాలు.. విద్యుత్ ప్రభలను ప్రారంభించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నాక మాజీమంత్రి మీడియాతో మాట్లాడారు. కోటప్పకొండ తిరునాళ్లకు తరలివచ్చే లక్షలాది భక్తులకోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, 2 నెలల ముందునుంచే అన్నిశాఖలు తిరునాళ్ల ఏర్పాట్లపై దృష్టి పెట్టాయని మాజీమంత్రి తెలిపారు. త్రికోటేశ్వరస్వామి అనుగ్రహం.. ఆశీస్సులకోసం భారీగా భక్తులు తరలిరావడం సంతోషంగా ఉందన్న ఆయన, విద్యుత్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్నీ చూసుకొని అందరూ జాగ్రత్తగా ఇళ్లకు వెళ్లాలని సూచించారు. అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. జగన్, వైసీపీ గురించి చెప్పిన మాటలన్నీ అక్షరసత్యాలని, కూటమిప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటుందన్న ఆయన వ్యాఖ్యలు కచ్చితంగా నిజమవుతాయని, రాష్ట్రప్రజల మనస్సుల్లో కూడా అదే ఉందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వైసీపీ ఎన్నికుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రజలు కూటమిప్రభుత్వంపై ఉంచిన విశ్వాసం, నమ్మకాన్ని కోల్పోరని పుల్లారావు తెలిపారు. ప్రజలు మరోసారి జగన్ గారడీ చేష్టలను, మాయమాటలను నమ్మి, ఆయన దుర్మార్గపాలనకు బలికావడానికి సిద్ధంగా





లేరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. రాష్ట్ర రైతాంగంతో పాటు, వ్యవసాయాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్క కుటుంబం సంతోషంగా జీవించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనని, అందరి కడుపు నింపే అన్నదాత గురించి ఆయన ఆలోచించినట్టుగా మరెవరూ ఆలోచించరని మాజీమంత్రి తెలిపారు. శివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు విచ్చేసే భక్తుల ఆకలి తీర్చడానికి వివిధ స్వచ్ఛంద సంస్థలు, దాతలు చిలకలూరిపేట-కోటప్పకొండ మార్గంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన అన్నదాన శిబిరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. మిర్చిరైతుల సమస్యలు, వారి కష్టాలు చంద్రబాబుకు తెలుసునని, గతంలో కూడా ధరతగ్గితే ప్రభుత్వం నుంచి క్వింటాకు రూ.1500వరకు అదనంగా అందించారని, మద్ధతు ధరకు మిర్చికొనేలా చర్యలు తీసుకున్నారని పుల్లారావు చెప్పారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ ఏ ఒక్క రైతుగురించి ఆలోచించలేదని, ఆఖరికి ధాన్యం కూడా కొనకుండా వరిరైతుల్ని మోసగించాడన్నారు. భక్తుల కోసం కోటప్పకొండ వద్ద కాకతీయ సేవ సమితి, మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు గారు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. చిలకలూరిపేట నియోజక పరిధిలో జనసేన పార్టీ, రోటరీ క్లబ్, శాలివాహన సంఘం, రోటరీ క్లబ్ ఆఫ్ పండరిపురం, మల్లెల బుచ్చయ్య చారిట్రబుల్ ట్రస్ట్, రైస్ ఆర్గనైజేషన్, షిరిడి సాయి ట్రస్ట్, ఎల్ఐసి వాసుదేవ్, తోట కృష్ణమూర్తి, తోట బ్రహ్మ స్వాములు, బైరా కోటేశ్వరరావు, 38వ వార్డు మహిళా నాయకురాలు సుజాత తదితరులు ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించటం జరిగింది. అన్నదానం చేపట్టిన నిర్వాహకుల్ని, సేవా సంస్థల్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు పుల్లారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమాల రవి, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, కనమార్లపూడి రమేష్, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి, పిల్లి కోటేశ్వరరావు, గట్టినేని విజయ్ సాయి తదితులున్నారు.



---

# దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం

- ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలి
- మంగళగిరి ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలి
- ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



అక్షర విజేత ఉండవల్లి...!

మంగళగిరి చినకాకాని వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రిని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి సమీక్షించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవన నమూనాను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి. అత్యాధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దాలి. వంద పడకల విభాగంలో దేశానికి రోల్ మోడల్ గా ఆసుపత్రి నిలవాలి. ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా ఉండాలన్నారు. రోగులకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలి. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. డాక్టర్లు, పేషంట్లు, విజిటర్స్ కోణంలో జోన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. పేరెన్నికగన్న ఆసుపత్రుల భవన నమూనాలను పరిశీలించి అందకనుగుణంగా మార్పులు, చేర్పులు చేయాలన్నారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు. పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాను రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎమ్ఎస్ఐడీసీ(ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) సీఈ జి.సుధాకర్ రెడ్డి, ఎస్ఈ వి.చిట్టిబాబు, ఈఈ సీవీ రమణ, భార్గవ్ గ్రూప్ చీఫ్ ఆర్కిటెక్చర్ శ్రీమతి నిఖిల, ఏపీఎమ్ఎస్ఐడీసీ డీఈఈ ఎమ్. హనుమంతరావు నాయక్, ఏఈ జి.గోపీచంద్, ఏఈ కె.శివ సత్యనారాయణ, భార్గవ్ గ్రూప్ డీజీఎమ్ ఏ.శ్యామ్ కిషోర్, సీనియర్ ఇంజనీర్ డి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# పేదలను విస్మరిస్తే ఉసురు తగులుతుంది

సి.పి.ఐ. జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుబ్బరాయుడు




అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో

బద్వేల్ నియోజకవర్గ కేంద్రమైన బద్వేల్ పట్టణం సి. కొత్తపల్లి లోని సి.ఆర్. నగర్. నందు స్థానిక ప్రజలు ప్రభుత్వ స్థలాలు నందు చిన్నపాటి నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని ఉపాధి లేక పట్టణంలో కూలి పనులు చేసుకొని పేదలు జీవిస్తూ ఉంటే పేదలపై పెత్తందారుల పెత్తనం ఎక్కువైందని వీరికి ప్రభుత్వ అధికారులు వత్తాసు పలకటం చూస్తుంటే వీరికి పేదల ఉసురు తగిలి పుట్టగతులు లేకుండా పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.6వ రోజు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణం ఇంత పెద్దగా విస్తరించడం ఇష్టం లేని బూర్జువా పార్టీల నాయకులు తమ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని ఇదే కొనసాగితే ఎర్రజెండా చేత బూని పేదల ఆకలి కేకలకు ఆగ్రహాలకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. పేదలు నివాసం ఉన్న ప్రాంతంలోనే వీరికి ఇంటి పట్టాలు మంజూరు చేసి మౌలిక సదుపాయాలైన త్రాగునీరు. కరెంటు. రోడ్డు. సౌకర్యాలు కల్పించి ప్రభుత్వమే పక్కా గృహాలను నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం పేదల యొక్క సమస్యలు నెరవేర్చకపోతే ఉద్యమాన్ని ఒక కడప జిల్లాలోని కాక రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మలుచుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 6.వ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారు., బి. భారతి, జి .ఎల్లమ్మ, ఎం. పిరాంబి, ఏ. పీరమ్మ,జి.వరలక్ష్మి, టి. ప్రమీల,ఎన్. ఆశ,ఎన్. మహేష్, పి.సుధాకర్, సి.రవి,బి. రామ సుబ్బారెడ్డి, కే.నర్సయ్య,ఎం. కొండయ్య,బి. సింహాద్రి,ఎల్. రమణయ్య, ఎం. నాగయ్య,జి. గంగి నాయుడు,ఎస్. స్వాతి,ఎస్. భాను,ఎస్.వెంకటలక్ష్మి, దేవి. ఈ కార్యక్రమం నందు సి.పి.ఐ. పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# విజయ జగదీశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ.



**అక్షర విజేత / బుట్టాయగూడెం.**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పట్టిసం కు విచ్చేయు భక్తులకు విజయ జగదీశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కొవ్వాసి జగదీశ్వరి మాట్లాడుతూ మహాశివరాత్రికి వచ్చే భక్తులు సుమారు 4 కిలోమీటర్లు నడచుకుంటూ వెళ్లి స్వామి వారి దర్శనం చేసుకుంటున్నారని, దర్శనం అయ్యాక తిరిగి 4 కిలోమీటర్లు నడచుకుంటూ వస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే నావంతుగా భక్తులకు ఏదో విధంగా సహాయం అందించాలని, మజ్జిగ పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఎండలు బాగా ఎక్కువగా ఉన్నాయని , పిల్లలు మరియు పెద్దలు అందరూ తగు జాగ్రత్తలు తీసుకుని స్వామివారి దర్శనానికి రావాలని కోరారు. తమ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక కార్య క్రమాలు చేపడుతున్నామని,ఇటీవల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్బంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో రోగులకు పండ్లు , అనాథ మరియు వృద్ధ ఆశ్రమాలలో బట్టలు , దుప్పట్లు పంపిణీ చేసిన విషయాన్ని ఆమె గుర్తుచేసుకున్నారు. నలుగురికి సహాయం చేయడంలో ఎంతో తృప్తి , సంతృప్తి లభిస్తుందని జగదీశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ నాయక్ , జితేంద్ర , మోజేష్ , మణికంఠ, బుజ్జిదొర , అప్పారావు మరియు సత్యన్నారాయణ పాల్గొన్నారు.

# త్రిలోకాధిపతికి వెండి నామాలు బహుకరణ



**అక్షర విజేత మంగళగిరి...!**

మంగళగిరి నగరంలో రెండు వైష్ణవ దివ్యక్షేత్రాల నడుమ ఉన్న శ్రీ గంగాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం (శివాలయం) లోని శివుని విగ్రహానికి అలంకరించే నిమిత్తం మంగళగిరికి చెందిన విడేల సాయిశ్రీనివాస్ (వాసు), హారిక దంపతులు మూడవ కన్నుతో కలిగిన వెండి నామాలను బహుకరించారు. ఈ మేరకు బుధవారం వెండి నామాలు ఆలయ ఈవో జే.వి.నారాయణ కు అందజేశారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు తెలిదేవరపల్లి మహేష్ కుమార్ శర్మ వెండి నామాలు స్వామివారికి అలంకరించి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఇంకా కార్యక్రమంలో ఆలయ పూర్వ చైర్మన్ బోగి కోటేశ్వరరావు, ఆలయ అర్చకులు తెలిదేవరపల్లి శ్యామసుందర శాస్త్రి, సీతారామ కోవెల మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వాకా మంగారావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు దైవ దర్శనంతోపాటు పర్యావరణ పరిరక్షణ కూడా దైవకార్యంగా భావించాలి

**అక్షరవిజేత,భీమవరం :**

ఎన్నో ప్రాంతాల నుంచి దైవ దర్శనము కోసం భక్తులు వస్తూ ఉంటారని, దైవ దర్శనం తోపాటు పర్యావరణ పరిరక్షణ కూడా దైవకార్యంగా భావించాలని యూత్ హాస్టల్స్ అసోసియేషన్ కార్యదర్శి నందమూరి రాజేష్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమేశ్వర స్వామి దేవస్థానం వద్ద భక్తులకు గుడ్డ సంచులను అందించారు. రాజేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతోనే చాలామంది జీవనం సాగిస్తున్నారని, మార్పు అనేది త్వరగా రావాలని కోరారు. ప్రచార కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భక్తులుగా ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ ను నిషేధించాలని, గుడ్డ సంచులనే వినియోగించాలని అన్నారు. శివరాత్రి మహోత్సవంలో జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశాల మేరకు ప్లాస్టిక్ వాడకంపై నిషేధంపై ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా చేస్తున్నామని అన్నారు. అనంతరం భక్తులకు గుడ్డ సంచులను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు మల్లేశ్వరరావు, గోపిశెట్టి కృష్ణ, కెప్టెన్ శేఖర్, సత్యసాయి సేవా సమితి సభ్యులు రాయప్రోలు చలపతి, భట్టిప్రోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# సిపిఐ ఆధ్వర్యంలో ఆరో రోజుకు చేరిన రిలే దీక్షలు

## ఇంటి పట్టాలు ఇవ్వమంటేకట్టుకున్న గూడులను కూల్చేస్తాం అనడం సరికాదు




**అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో :**

గోపవరం మండలం పి.పి కుంట వద్ద ప్రభుత్వ భూమిలో 365 రోజులు గ గుడిసెలు రేకుల షెడ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న వారికి అక్కడేఇంటి పట్టాలుమంజూరు చేయాలని మౌలికసౌకర్యాలు అయిన మంచినీళ్ళ,రోడ్లు, కరెంటు ఏర్పాటుచేయాలని, కబ్జాయిన ప్రభుత్వ భూములు స్వాదీనం చేసుకోకుండా మా గుడిసెల జోలికి వస్తే తిరుగుబాటు చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ .నాగ సుబ్బారెడ్డిహెచ్చరించారు బుధవారం పి. పి కుంట వద్ద జాతీయ రహదారి ప్రక్కన రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన అయన మాట్లాడుతూ..... ఇల్లు లేని గ్రామీణ ప్రాంత నిరుపేదలు 2024 ఫిబ్రవరి 4వ తేదీ న ప్రభుత్వ బంజరు భూమి అయిన 1561 నందు గుడిసెలు వేసుకొనిఉండగా వారి సమస్యలు పరిష్కరించాల్సిన రివెన్యాఅధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పైపెచ్చు ఈ మధ్యకాలంలో మీరు ఇక్కడఇండ్ల నిర్మాణం చేపట్ట వద్దని ప్రతిరోజు అధికారుల వేధింపులు ఎక్కువ అయినాయి, మండలంలో గోపవరం బేతయపల్లి, మడకలవారిపల్లిలో వందల ఎకరాల భూములు అన్యాక్రంతం అయినాయి రెవిన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్న భూములనుండి పి. పి కుంట వరకు ఆక్రమించుకున్న ఒక్క ఎకరం అయిన స్వాధీనంచేసుకున్నారా! చేసుకోక ఇంకా ఖాళీ భూములు ఏమున్నాయని వెతికి సిండికేటురాజకీయ నాయకులకు (వైసీపీ - టిడిపి)కట్టబెట్టాలని చూస్తున్నారని అధికారులకు చిత్తశుద్ధి ఉంటే అక్రమార్కులపై కేసులు పెట్టి ప్రభుత్వ భూములోహెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనిఆయనడిమాండ్ చేశారు. 365రోజులుగా ఉన్న పేదలకు పట్టాలి ఇవ్వకపోగా కూలగొడతామని బెదిరించటం సరైంది కాదని ఈ దీక్షలు ప్రధాన ఉద్దేశం అధికారుల నుండి నిర్దిష్టమైన హామీ ఇచ్చేవరకు కొనసాగిస్తామనిఆయనతెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ భూపోరాట కమిటి కన్వీనర్ పి.వి.రమణ, శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు గురవయ్య, సుబ్బారాయుడు, కే . పెంచలయ్య ఓబులమ్మ లక్ష్మమ్మ సుప్రజ తదితరులు పాల్గొన్నారు



# శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి









**అక్షరవిజేత,పాలకొల్లు:**

బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని పంచారామాలలో ఒక్కటైన పాలకొల్లు శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు తోట అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గోత్రనామాలతో అంతరాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ బయట భక్తులు కొరకు ఏర్పాటు చేసిన పులిహర ప్రసాద వితరణను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా భక్తులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో తహసిల్దార్ దుర్గా కిషోర్, ఆలయం ఇ ఓ సిహెచ్ రంగారావు తదితరులుపున్నారు.

# మహాశివరాత్రి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు





**అక్షర విజేత, దేవరపల్లి**

గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శివాలయాల్లో శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. మండలం లోని గౌరీపట్నం, యాదవో లు చిన్నాయి గూడెం గ్రామంలో శివాలయాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆంద్రూ అనిల్, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తూర్పు - పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి స్థానానికి ఎన్నిక నిర్వహించేందుకు జిల్లాలో పోలింగ్ పూర్తి ఏర్పాట్లు



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

**అక్షరవిజేత,భీమవరం:**

రెవెన్యూ అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికకు అవసరమైన పోలింగ్ ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 70,052 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించు కోనున్నారని తెలిపారు. వీరిలో 39,863 మంది పురుషులు కాగా, 30,187 మంది మహిళా ఓటర్లు, ఇద్దరు ట్రాన్స్ జెండర్స్ ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని 20 మండలాల్లో మొత్తం 93 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో భీమవరం డివిజన్లో 29, నరసాపురం డివిజన్లో 33, తాడేపల్లిగూడెం డివిజన్లో 31 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్దా ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాలవద్ద సిసి కెమేరాల ద్వారా వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామని, దీంతోపాటు పోలింగ్ ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేస్తారని తెలిపారు. ఫిబ్రవరి 27 గురువారం ఉదయం 8 గంటలు నుంచి సాయంత్రం 4 గంటలు వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఓటర్లు ప్రభుత్వం నిర్దేశించిన 11 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకువెళ్లాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయడానికి మొత్తం 585 మంది పోలింగ్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. వీరిలో 117 మంది చొప్పున ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 234 మంది పోలింగ్ అధికారులు, 117 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక పిఓ, ఒక ఏపిఓ, ఇద్దరు అదనపు పోలింగ్ అధికారులు, ఒక సూక్ష్మ పరిశీలకులను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్డిఓ కార్యాలయాలవద్ద డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నరసాపురం, భీమవరం డివిజన్లో 6 రూట్లు చొప్పున, తాడేపల్లిగూడెం డివిజన్లో 5 రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కో రూట్ పర్యవేక్షణకు ఒక రూట్ ఆఫీసర్, ఒక సెక్టార్ ఆఫీసర్ను నియమించినట్లు తెలిపారు. ఆర్డిఓ కార్యాలయాలవద్ద పోలింగ్ సిబ్బందికి బుధవారం ఉదయమే ఎన్నికల సామగ్రిని అందజేయడం జరిగిందని, బస్సుల ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది తరలివెళ్లరన్నారు. ఈ ప్రక్రియను ఎంఎల్సి ఎన్నికలకు ఏఆర్ఓగా వ్యవహరిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, ఆయా డివిజన్ల ఆర్డిఓలు పర్యవేక్షణలో పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా స్వామివారి కళ్యాణం



**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లి: దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారి కళ్యాణం రంగ రంగ వైభవంగా నిర్వహించినారు ఆలయ అర్చకులు వై. సృజన శర్మ, మొక్కపాటి శ్రీనివాస రావు, రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పీటల మీద నల్లమాటి బాలకిషోర్ సౌజన్య దంపతులు కూర్చుని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొవ్వూరు ఆర్డీవో డాక్టర్ రాణి సుస్మిత కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, పసుపు కుంకుమ అందించినారు ఈ సందర్భంగా రాణి సుస్మిత మాట్లాడుతూ కాశీ తరహాలో శివాలయం నిర్మాణం జరిగింది మరియు రాజరాజేశ్వరి అమ్మవారు శ్రీ చక్రం మీద ప్రతిష్టించబడి ఎంతో ఆధ్యాత్మిక, ప్రశాంతంగా ఆలయం నెలకొన్ని ఉంది అని తెలియజేసినారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ రాణి సుస్మిత ని పట్టు వస్త్రాలతో సత్కరించి స్వామివారి ఫోటోను మరియు ప్రసాదం అందించారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ తండ్రి రాణి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు బలుసు సత్యనారాయణ, కొయ్యలమూడి సురేంద్ర నాథ్ చటర్జీ, తాళ్లూరి శ్రీనివాసరావు, నల్లమాటి జానకి రామయ్య, వల్లభనేని దుర్గాప్రసాద్, గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి నారు.

# ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంను దర్శించినజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**అక్షరవిజేత,తాడేపల్లిగూడెం:**

బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పశ్చి మగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం మండలం వీరంపాలెం గ్రామంలో ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దర్శించుకున్నారు. ఏటా కార్తీక పౌర్ణమి, మహాశివరాత్రి పర్వదినాల్లో రెండుసార్లు మాత్రమే దర్శనానికి వీలుపడే స్పటిక లింగాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దర్శించుకున్నారు. శివలింగానికి నెయ్యి, పాలాభిషేకం చేశారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా పీఠం వ్యవస్థాపకులు గరిమెళ్ళ వెంకటరమణ సిద్ధాంతి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.



ప్రశాంతమైన వాతావరణంలో నెలకొల్పబడిన ఈ శైవ క్షేత్రం భారతదేశంలో రెండవ దక్షిణ కాశీగా వెలుగొందుతుందని ఒకపక్క లింగాకారంలోని ఈశ్వరుడు, మరో పక్క స్పటిక లింగం ఆకాశ గంగ పార్వతి పరమేశ్వరుల విగ్రహాలతో పాటు 108 దేవతామూర్తులు ఆలయాలు ఒకే ప్రాంగణంలో దర్శనమిస్తాయని పీఠం వ్యవస్థాపకులు గరిమెళ్ళ వెంకటరమణ సిద్ధాంతి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మొదటిసారిగా ఈ పీఠమునకు రావడం జరిగినదన్నారు. శివలింగం అభిషేకంలో పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ దేవ దేవుని ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుచున్నాను అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఈ సంద ర్భంలో ఆలయ పీఠాధిపతి శ్రీ గరిమెళ్ళ వెంకటరమణ సిద్ధాం తి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తల్లిదండ్రులు, తహ సిల్దార్ ఏం.సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మ్రారు మ్రోగిన ఆలయాలు



గోపాలపురం, అక్షర విజేత,

మండలంలో మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకుని, ఆయా గ్రామాల్లో ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మూడు రోజుల నుండి ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామాల్లో ఉన్న శివాలయాలకు రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. చలువ పందిళ్ళు వేసి భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి వసతుల్ని కల్పించారు. భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. మండలంలోని చె రుకుమిల్లి గ్రామంలో ఉన్న పురాతన శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాధపురం గ్రామంలో ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద దర్శనం కోసం భక్తులు క్యూ కట్టారు. స్వామివారి ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి అభిషేకాలు చేశారు. మండలంలోని గోపాలపురం, కొవ్వూరు పాడు, దొండపూడి, హుకుంపేట, చిట్యాల తదితర గ్రామాల్లో ఉన్న శివాలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మారు మ్రోగిపోయింది. ఆలయాల వద్ద రాత్రులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ ప్రశాంతంగా జరగాలి

**గోపాలపురం అక్షర విజేత,**

నియోజకవర్గంలో నేడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సర్వం సిద్ధం చేసినట్లు, తహసీల్దార్ కే అజయ్ బాబు తెలిపారు. నియోజకవర్గంలో 6443 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకో నున్నారు. దేవరపల్లి మండలంలో 2166 మంది ఓటర్ లు ఉండగా మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గోపాలపురం మండలంలో 1777 మంది ఉండగా మూడు పోలింగ్ కేంద్రాలు, అలాగే నల్లజర్ల మండలంలో 2500 మంది ఓటర్లు ఉండగా నాలుగు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన కేంద్రాలకు ఎన్నికల సామగ్రితో తరలి వెళ్లారన్నారు. గ్రాడ్యుట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 35 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. కూటమి ప్రభుత్వం తరపున పేరా బత్తుల రాజశేఖర్ పోటీ చేస్తుండగా, పిడిఎఫ్ తరపున ఎమ్మెల్సీగా వీర రాఘవులు పోటీలో నిలిచారు. మిగిలిన వారంతా స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలో దిగారు. తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పోలింగ్ ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందని ఓటర్లు ఓటు వేయడానికి వచ్చినప్పుడు తమ కూడా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఏదో ఒక గుర్తింపు కార్డు తో పాటు ఓటర్ స్లిప్పు తీసుకురావాలని అన్నారు.



# శీ ముఖలింగేశ్వరా స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఎంజీఆర్

**అక్షర విజేత. శ్రీకాకుళం జిల్లా**

మహాశివరాత్రి శుభ సందర్భంగా శ్రీముఖలింగం గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ ముఖలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు స్థానిక పురోహితులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకొని తదనంతరం పురోహితులు శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు . ఆయనతోపాటు పాతపట్నం మండల అధ్యక్షులు పైల బాబ్జి, శ్రీరామ్ రమణ, శవాల చిన్నయ్య తో పాటు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# శివరాత్రి సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొని అన్నదాన కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం అత్యంత పవిత్రమైనది అని, శివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఆర్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు 40 వేలకు మంది పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ), ఎన్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.